


# వెలిచాలకే టికెట్

రాజేందర్ రావుకే ఖరారు చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

ఇప్పటికే కరీంనగర్ నుంచి ఎంపీగా పోటీ చేసిన అనుభవం

ప్రత్యర్థులకు దీటైన అభ్యర్థి అని పార్టీలో అభిప్రాయం

పరిచయాలు.. కుటుంబ నేపథ్యం కలిసొస్తుందని రాజేందర్ రావులో ధీమా

3

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎట్టకేలకు వెలిచాల రాజేందర్ రావు పేరును అధిష్టానం ప్రకటించింది. ఎన్నో కసరత్తులు, మరెన్నో ఉత్కంఠల మధ్య చివరికి వెలిచాల అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీంతో ఆయన అనుచరుల్లో సంబరాలు వెల్లువెత్తాయి. రాజేందర్ అయితేనే ప్రత్యర్థులకు దీటైన అభ్యర్థి అని అధిష్టానం భావించడం.. అటు మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం ఆయనకే మద్దతుగా నిలువడంతో మార్గం సుగమమైందని చెప్పొచ్చు. ఇప్పటికే అట్టహాసంగా నామినేషన్ వేసిన వెలిచాల రాజేందర్ రావు నేటి నుంచి ప్రచారపర్వంలోకి వెళ్తున్నారు. కరీంనగర్ జిల్లా నుస్తులాపూర్ నుంచి తన ప్రారంభించనున్నారు. మరోవైపు.. వెలిచాలకు మద్దతుగా మంత్రి, పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు కలిసి నడుస్తున్నారు.


TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 15

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | గురువారం 25 ఏప్రిల్ 2024 | పేజీలు 6


ఇన్‌చార్జి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పొన్నం

ఆయన వెంటే విప్, ఎమ్మెల్యేలు, క్యాడర్

గతంలో ఎంపీగా చేసిన అనుభవం అడ్వాన్‌టేజీ..


నాటి అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్న వైనం

సవాళ్లను అధిగమిస్తూ.. అందరిని సమన్వయ పరుస్తూ..

కౌంటర్లతో ప్రత్యర్థులకు ముచ్చెటమలు పట్టిస్తూ ప్రచారం

# కీ రోల్ పొన్నందే..

2






## ఎంపీ ఎన్నికల్లో అన్నీ తానై నడిపిస్తున్న మంత్రి ప్రభాకర్

### కరీంనగర్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా..

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు అందరి కన్ను కరీంనగర్ పార్లమెంట్ స్థానంపైనే పడింది. ప్రస్తుతం ఈ పార్లమెంటు స్థానానికి రసవత్తర పోరు నడుస్తోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ ఎంపీ సీటుపై కన్నేసింది. ఇక్కడ ప్రధాన ప్రత్యర్థి అయిన బండి సంజయ్‌ని ఓడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎలాగైనా ఈ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని శక్తియుక్తులు ప్రదర్శిస్తోంది. అందులో భాగంగా ఈ పార్లమెంట్ స్థానానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఇన్‌చార్జిగా నాయమించింది. దాంతో అప్పటి నుంచి పార్టీ గెలుపే లక్ష్యంగా పొన్నం ప్రభాకర్ ముందుకు సాగుతున్నారు. ప్రత్యర్థులపై అస్త్రశస్త్రాలు సంధిస్తున్నారు. అటు క్యాడర్‌లోనూ ఉత్సాహం నింపుతూ... ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ సమాయత్తం చేస్తున్నారు. ప్రతీ బూత్‌లోనూ మెజార్టీ సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. గతంలోనూ పొన్నంకు ఎంపీగా చేసిన అనుభవం ఉండడం.. తన హయాంలో చేసిన అభివృద్ధి సైతం కళ్ల ముందే కనిపిస్తుండడంతో ప్రజలకు వాటిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మరోవైపు ప్రత్యర్థులకు ఆరోపణలు, విమర్శలకు కౌంటర్ ఇస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. మొత్తంగా కరీంనగర్ పార్లమెంటుపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా మంత్రి దూసుకెళ్తున్నారు.



## ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి సంచలనం సృష్టించినట్లు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన, అత్యుత్తమ మార్కులు సాధించిన అల్ఫోర్స్ చిన్నారులను అభినందించారు.



6

SPECIAL STORY

# కీ రోల్ పొన్నందే..



**ఎంపీ ఎన్నికల్లో అన్నీ తానై నడిపిస్తున్న మంత్రి ప్రభాకర్**

**కరీంనగర్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా ముందుకు..**

**ఇన్‌చార్జి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పొన్నం**

**ఆయన వెంటే విప్, ఎమ్మెల్యేలు, క్యాడర్**

**గతంలో ఎంపీగా చేసిన అనుభవం అడ్వాన్‌టేజీ..**

**నాటి అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్న వైనం**

**సవాళ్లను అధిగమిస్తూ.. అందరిని సమన్వయ పరుస్తూ..**

**కౌంటర్లతో ప్రత్యర్థులకు ముచ్చెటమలు పట్టిస్తూ ప్రచారం**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు అందరి కన్ను కరీంనగర్ పార్లమెంట్ స్థానంపైనే పడింది. ప్రస్తుతం ఈ పార్లమెంటు స్థానానికి రసవత్తర పోరు నడుస్తోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ ఎంపీ సీటుపై కన్నేసింది. ఇక్కడ ప్రధాన ప్రత్యర్థి అయిన బండి సంజయ్‌ని ఓడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎలాగైనా ఈ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని శక్తియుక్తులు ప్రదర్శిస్తోంది. అందులో భాగంగా ఈ పార్లమెంట్ స్థానానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఇన్‌చార్జిగా నాయమించింది. దాంతో అప్పటి నుంచి పార్టీ గెలుపే లక్ష్యంగా పొన్నం ప్రభాకర్ ముందుకు సాగుతున్నారు. ప్రత్యర్థులపై అస్త్రశస్త్రాలు సంధిస్తున్నారు. అటు క్యాడర్‌లోనూ ఉత్సాహం నింపుతూ... ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ సమాయత్తం చేస్తున్నారు. ప్రతీ బూత్‌లోనూ మెజార్టీ సాధించేలా ప్రోత్సహిస్తున్నారు. గతంలోనూ పొన్నంకు ఎంపీగా చేసిన అనుభవం ఉండడం.. తన హయాంలో చేసిన అభివృద్ధి సైతం కళ్ల ముందే కనిపిస్తుండడంతో ప్రజలకు వాటిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మరోవైపు ప్రత్యర్థులకు ఆరోపణలు, విమర్శలకు కౌంటర్ ఇస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. మొత్తంగా కరీంనగర్ పార్లమెంటుపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా మంత్రి దూసుకెళ్తున్నారు.

## ఆది నుంచి ఉద్యమ నాయకుడే..

పొన్నం ప్రభాకర్ ముందు నుంచే తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు కృషి, పట్టుదలతో ముందుకు సాగే వారు. ఆయన తన కళాశాల రోజుల నుంచే విద్యార్థి నాయకుడు. 1987-1988 సమయంలో ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల యూనియన్ అధ్యక్షుడయ్యారు. 1987 నుండి 1989 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1987-1988 వరకు కరీంనగర్ జిల్లా కళాశాలలకు కన్వీనర్‌గా కొనసాగారు. 1989-1991 వరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా, 1992-1998 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. తరువాత 1999-2002 వరకు మళ్లీ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2002-2003 వరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2002-2004 వరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. డీసీఎంఎస్ అధ్యక్షుడిగా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా కొనసాగారు. 2009లో కాంగ్రెస్ టిక్కెట్‌పై ఎంపీగా గెలుపొందారు. వివిధ పార్లమెంటరీ కమిటీలకు సభ్యుడిగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. పెప్పర్ స్ప్రే దాడిని సైతం అనుభవించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరీంనగర్ లోక్ సభ స్థానానికి పొన్నం ప్రభాకర్ పోటీ చేసినా బీఆర్ఎస్ అభ్యర్థి బి.వినోద్ కుమార్ చేతిలో ఓడిపోయారు. 2018లో కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. 2019 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ చేతిలో ఓడిపోయా రు. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్ కుమార్‌పై 19,344 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

## గెలుపే ప్రధాన లక్ష్యంగా..

కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. ఇక్కడి నుంచి ఎంపీగా కేసీఆర్ పోటీ చేసి ఉద్యమాన్ని ఉధృతం చేశారు. అంతేకాదు.. ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్?ను ఇక్కడి ఓటర్లు ఆదరించారు. 2019 ఎన్నికల్లో మాత్రం బీజేపీ ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చింది. బీజేపీ అభ్యర్థి సంజయ్ విజయం సాధించారు. తరువాత బీఆర్ఎస్ బలహీనపడుతూ వచ్చింది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో.. నాలుగు సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానాలను కోల్పోయింది. అయితే.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్?కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. అదేవిధంగా.. బీజేపీ ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకుంది. ఇక్కడ బీజేపీ నుంచి బండి సంజయ్.. బీఆర్ఎస్ నుంచి వినోద్ మరోసారి బరిలోకి దిగనున్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ బాధ్యతలు అప్పజెప్పారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఈ సీటుపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే కాంగ్రెస్ నేతలు గ్రౌండ్ వర్క్ పూర్తిచేయడమే కాకుండా.. మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో కదనరంగం లో దూసుకెళుతున్నారు. ఇప్పటికే ఎన్నికల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. కరీంనగర్ ఎంపీ స్థానం.. ఇటు నిజామాబా ద్, పెద్దపల్లి ఎంపీ స్థానాలపై ప్రభావం చూపుతుంది. దీంతో ఆచితూచి అడుగులు వేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. అందుకే.. కరీంనగర్ స్థానంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడ ఇతర పార్టీలకు చెందిన నేతలను పార్టీలో చేర్పించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. గత ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు మొదటి స్థానంలోకి తీసుకురావడంపై మంత్రి దృష్టి పెట్టారు.

## కరీంనగర్ అసెంబ్లీపై ప్రత్యేక దృష్టి

కరీంనగర్ ఎంపీ క్యాండిడేట్ గెలుపునకు కరీంనగర్ అసెంబ్లీ ఓటర్లు ప్రధానం అని చెప్పాలి. దాంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ స్థానంపై స్పెషల్ ఫోకస్ చేవారు. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో సుమారు 3.50 లక్షల ఓటర్లు ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ కరీంనగర్?లో కాంగ్రెస్?కు కేవలం 40 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే.. అప్పటి పరిస్థితులు వేరనే చెప్పాలి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చెప్పడం.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో ప్రజలు ఇటు వైపుగా మళ్లినట్లు సమాచారం. ఆరు గ్యారంటీలను ప్రచారాస్త్రంగా ఎంచుకుని మెజార్టీ ఓట్లను సాధించేందుకు మంత్రి నేతృత్వంలో క్యాడర్ అంతా ముందుకు సాగుతోంది. గతంలో పార్టీలో గ్రూపులు నెలకొన్నా.. ప్రస్తుతం పొన్నం ప్రభాకర్ అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చారు. దాంతో అంతా కలిసికట్టుగా పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మరోవైపు.. గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి బీఆర్ఎస్ పరిస్థితి నగరంలో తారుమారైంది. ఆ పార్టీ నేతలు అవినీతి, అక్రమాలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నగరంలో ఆ పార్టీ



నేతలు సృష్టించిన అరాచకం సైతం అంతా ఇంతా కాదు. భూకబ్జాలకు పాల్పడడమే కాకుండా.. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఆస్తులను చేజిక్కించుకున్నారు. దాంతో ఇప్పటికే ఒకరి తరువాత ఒకరు అరెస్టై జైలు పాలయ్యారు. ఇంకా లిస్టులో చాలా మందే ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో ప్రజల్లో ఆ పార్టీపై ఆసక్తి పోయినట్లుగా తెలుస్తోంది. దానికితోడు ఆ పార్టీలో గ్రూపుల కొట్లాటలు అలాగే కొనసాగుతున్నాయి. ఇది కాస్త ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి కలిసిరానున్నట్లు తెలుస్తోంది.

## సవాల్‌గా తీసుకున్న మంత్రి



పొన్నం ప్రభాకర్ మంత్రి అయిన తరువాత జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవి. అంతేకాదు ఇక్కడ రెండు పార్టీలు బలంగా ఉండటంతో పొన్నం తన శక్తికి మించి పార్టీ గెలుపునకు కృషి చేస్తున్నారు. వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ సంజయ్, వినోద్‌పై విమర్శలు చేస్తూనే ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను కార్నర్ చేస్తూ వారు చేసిన అభివృద్ధిపై నిలదీస్తున్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలని.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడగడం కాదని.. రాముడు ఫొటో లేకుండా ప్రజాక్షేత్రంలోకి రావాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇటు బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌పైనా ఫైర్ అవుతున్నారు. ఆయన ఎంపీగా ఉన్న సందర్భంలో చేసిన ఒక్క అభివృద్ధి పనిని అయినా చెప్పాలని డిమాండ్ చేశారు. మొత్తానికి ఇన్‌చార్జి మంత్రి హోదాలో పొన్నం ప్రభాకర్ కరీంనగర్ స్థానాన్ని సవాల్‌గా తీసుకున్నారు. అంతేకాదు.. ఫైనల్‌గా తాను అనుకున్న వెలిచాల రాజేందర్ రావుకే టికెట్ ఇప్పించారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

# వెలిచాలకే టికెట్





**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**
కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎట్టకేలకు వెలిచాల రాజేందర్ రావు పేరును అధిష్టానం ప్రకటించింది. ఎన్నో కసరత్తులు, మరెన్నో ఉత్కంఠల మధ్య చివరికి వెలిచాల అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. దీంతో ఆయన అనుచరుల్లో సంబరాలు వెల్లువెత్తాయి. రాజేందర్ అయితేనే ప్రత్యర్థులకు దీటైన అభ్యర్థి అని అధిష్టానం భావించడం.. అటు మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం ఆయనకే మద్దతుగా నిలువడంతో మార్గం సుగమమైందని చెప్పొచ్చు. ఇప్పటికే అట్టహాసంగా నామినేషన్ వేసిన వెలిచాల రాజేందర్ రావు నేటి నుంచి ప్రచారపర్వంలోకి వెళ్తున్నారు. కరీంనగర్ జిల్లా నుస్తులా పూర్ నుంచి తన ప్రారంభించనున్నారు. మరోవైపు.. వెలిచాలకు మద్దతుగా మంత్రి, పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు కలిసి నడుస్తున్నారు.

### కుటుంబ నేపథ్యం..

మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. దాదాపు దశాబ్ద కాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. మరోమారు తన భవిష్యత్తును పరీక్షించేందుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. కరీంనగర్‌ను వేదికగా తీసుకొని ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్లాలని ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. వెలిచాల జగపతిరావు రాష్ట్రంలోని కీలక నేతల్లో ఒకరిగా ఎదిగారు. రామడుగు మండలం గుండిగోపాలరావుపేట సర్పంచ్ నుంచి ఎమ్మెల్యేగా.. ఎమ్మెల్సీగానూ కొనసాగారు. అలాగే.. తెలంగాణ లెజస్లేచర్ల ఫోరం కన్వీనర్‌గా.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల ఫోరం కన్వీనర్‌గానూ జగపతిరావు కొనసాగారు. మార్క్‌ఫెడ్ చైర్మన్‌గానూ పనిచేసిన ఆయన.. తెలంగాణ నేపథ్యం గురించి.. ఎన్నో రచనలు సైతం చేశారు.

### రాజేందర్ రావు విద్యాభ్యాసం..

ఢిల్లీలోని రామ్ జాస్ కాలేజీలో రాజేందర్ రావు బీఏ హానర్స్ పూర్తిచేశారు. ఉస్మానియా క్యాంపస్‌లో 1983లో ఎంబీఏ పూర్తి చేశారు. ఓ నిర్మాణ కంపెనీకి ఎండీగా వ్యవహరిస్తున్న ఆయన 1989లో గుండిగోపాల్ రావుపేట సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1991-1994 వరకు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా.. మార్కెట్ కమిటీ చాంబర్ స్టేట్ సెక్రటరీగా కొనసాగారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, కార్యదర్శిగానూ కొనసాగారు. 1992లో నెడ్ క్యాప్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2001-2004 వరకు టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా యువజన, విద్యార్థి విభాగాల ఇన్‌చార్జిగా పనిచేశారు. 2004లో చొప్పదండి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రెబల్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగారు. 30 వేల ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.

### ఎంపీగా పోటీచేసి.. గట్టి పోటీనిచ్చి..

మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు తనయుడైన రాజేందర్ రావు గతంలో కొంత కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. తదుపరి పరిణామాల నేపథ్యంలో సినీనటుడు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లారు. చిరంజీవి ఆహ్వానం మేరకే ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున కరీంనగర్ లోక్‌సభ స్థానానికి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో రాజేందర్ రావు మూడో స్థానంలో నిలిచినప్పటికీ.. గట్టి పోటీనే ఇచ్చారు. అప్పటికి పెద్దగా పుంజు కోని ప్రజారాజ్యం పార్టీ తరఫున పోటీ చేసి కూడా ఆయన 1.75 లక్షల ఓట్లను సాధించడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ తరఫున పోటీలో నిలిచిన అందరి అభ్యర్థుల్లో రాజేందర్ రావుకే ఎక్కువ ఓట్లు రావడం విశేషం. కరీంనగర్ ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ ఎంపీగా గెలుపొందారు. బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన వినోద్ సెకండ్ ప్లేస్‌లో నిలిచారు.

### అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు

దశాబ్దంన్నర పాటు వాడుకొని వదిలేసిన కేసీఆర్‌పై వెలిచాల చాలా అసంతృప్తికి గురయ్యారు. దాంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజేందర్ రావు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారు. అయితే.. ఇప్పటి వరకు కరీంనగర్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ అనూహ్యంగా తన స్థానాన్ని హుస్నాబాద్ నియోజకవర్గానికి మార్చుకున్నారు. దీంతో ఆయన అక్కడ గెలుపొంది మొదటి కేబినెట్‌లోనే మంత్రి సైతం అయ్యారు. ఈ క్రమంలో కరీంనగర్ ఎంపీ స్థానానికి అభ్యర్థి కరువయ్యారు. దాంతో గతంలో ఈ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసిన అనుభవం.. భారీగానే ఓట్లు సైతం సాధించడంతో రాజేందర్ రావును మరోమారు కాంగ్రెస్ తరఫున బరిలో దింపాలని అధిష్టానం ఆలోచన చేసింది.

### సంజయ్, వినోద్‌కు దీటైన అభ్యర్థి

బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి బరిలో నిలుస్తున్నారు. అటు బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోటీ చేస్తున్నారు. వీరిద్దరికి తగిన పోటీ ఇచ్చేందుకు గట్టి అభ్యర్థిని బరిలో దింపాలని ఇప్పటికే అధిష్టానం ఆలోచనలో పడింది. రాజేందర్ రావు అయితేనే వారికి దీటైన పోటీ ఇస్తారని ఎట్టకేలకు ఆయన పేరును ప్రకటించింది. వెలిచాల అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో ఇతర పార్టీల నుంచి కూడా వెలిచాలకు మద్దతుగా నిలిచేందుకు పలువురు నేతలు ముందుకు వస్తున్నట్లు సమాచారం. ఎట్టకేలకు పార్టీ అధిష్టానం తన పేరును ప్రకటించడంతో.. ఈ ఎన్నికల్లో తనదే గెలుపు అని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. తనకు ఉన్న వ్యక్తిగత పరిచయాలతోపాటు తన కుటుంబ నేపథ్యం కలిసి వస్తుందని ఆయన అంటున్నారు.

## గజవాహనంపై ఊరేగిన నరసింహుడు



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం ఉదయం స్వామి వారు గజవాహనంపై భక్తులను కటాక్షించడానికి బెజ్జంకి, ఎల్లంపల్లి, పాపయ్యపల్లి గ్రామాల పురవీధుల గుండా బయలుదేరారు. గజవాహనానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా.. పురవీధులన్నీ గోవిందనామ స్మరణలతో, సన్నాయి వాయిద్యాలతో నిండిపోయాయి. గజ వాహనంపై స్వామివారు పురవీధులలో తిరగడం వెనుక ఉన్న పురాణ గాధ ఏమిటంటే గజేంద్రమోక్ష ఘట్టంలో ఏనుగును కాపాడినట్లుగానే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు సైతం, శరణు కోరిన వారిని కాపాడుతారని పండితులు తెలిపారు.



## పోచమ్మ బోనాల్లో గంట రాములు



**తెలంగాణ క్యాపిటల్, సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో నిర్వహిస్తున్న భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహిస్తున్న పోచమ్మ బోనాల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఓదెల జడ్పీటీసీ గంట రాములు యాదవ్ పాల్గొన్నారు. బోనం ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు నల్ల మనోహర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి కాంగ్రెస్ మండల సమావేశాలు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నేటి నుండి ఈ నెల 28వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో మండల స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించనున్నారు. సమావేశాల్లో పార్టీ అభ్యర్థితోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిరిసిల్ల, కరీంనగర్, హుజూరాబాద్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు కేకే మహేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, పాల్గొంటారు.

GENERAL NEWS



ఎన్.మహేశ్వరి 550/1000, జి.అర్చన 439/470, డి.అంకిత 429/440, ఎస్.క్రిష్ణవేణి 409/500, బి.సౌమ్య 933/1000

# ఇంటర్ ఫలితాల్లో 'మోడల్'దే పైచేయి

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మండల కేంద్రం బెజ్జంకిలోని మోడల్ స్కూల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల లో 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 61 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. మోడల్ స్కూల్లో 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 652 మంది పాస్ అయ్యారు. 13 మంది ఫెయిల్ అయ్యారు. ఎంపీసీలో ఎం.సౌమ్య భాను 933 మార్కులు, బైపీసీలో ఎం.వెన్నెల 917 మార్కులు, సీఈసీలో ఎన్.మహేశ్వరి 550 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 109 మంది హాజరుకాగా.. 56 మంది 51 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. జి.అర్చన 439 మార్కులు, బైపీసీలో డి.అంకిత 429, సీఈసీలో ఎస్.కృష్ణవేణి 499 మార్కులు సాధించారు. అలాగే బెజ్జంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 79 మంది పరీక్షలు రాయగా.. వారిలో 48 మంది 61 శాతంతో ఉత్తీర్ణతను సాధించారు. ఎంపీసీలో ఎస్.మణికంఠ 916, బైపిసిలో జి.కార్తికేయ 753, ఒకేషనల్‌లో సిద్ధార్థ 797 మార్కులను సాధించారు.

# దేవుళ్లపై ఒట్లు వేసి సీఎం ఓట్ల రాజకీయం





కాంగ్రెస్ నాలుగు నెలల పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికే కొత్త నాటకాలు

బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటై కరీంనగర్‌లో అభ్యర్థిని ప్రకటించలేదు

కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్

**తెలంగాణ క్యాపిటల్, వేములవాడ:** అధికారంలోకి ఎలాగైనా రాము.. నోటికి ఏది వస్తే అది చెప్పి... ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి...మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నాలుగు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదులపై ఏర్పాటైందని ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదని....డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని.. ఇప్పుడు ఆగస్టు 15 వరకు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000, మహిళలకు 2500, పెన్షన్ పెంపు 4000, ఉచిత సిలిండర్, హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి తమిళనాడు కు నీళ్లను తరలించే కుట్రలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి... గోదావరి బేసిన్ లో తెలంగాణ నీళ్ల వాటా ఎంతనో తేల్చాకనే మాట్లాడాలని అన్నారు. నదుల అనుసంధానంపై రాష్ట్ర ప్రభుత్వం నోరుమెదపడం లేదన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని.. అసలు ఇప్పుడు ఉన్న ధాన్యమే కొంటలేరు...ఇక క్వింటాలుకు 500ల భోనస్ ఎప్పుడిస్తారని రైతులు అంటున్నారని పేర్కొన్నారు. బండి సంజయ్ మతరాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని.. కానీ ఐదేళ్ల కాలంలో సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదు కొత్తలు కూడా తీసుకురాలేదని అన్నారు. బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు, జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మాజీ జడ్పీ చైర్మన్ తీగల రవిందర్ గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, రామచందర్, శంకర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గజనందరావు, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్ గౌడ్, రాంబాబు, క్రాంతి, భాస్కర్ రావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలు తెల్వక కయ్యలో పడ్డారు..**

అధికారంలోకి ఎలాగైనా రాము.. నోటికి ఏది వస్తే అది చెప్పి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి.. మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నాలుగు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్, చిగురుమామిడి మండల కేంద్రాల్లో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ బిళ్ళ వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఈతకు వెళ్లి తండ్రీకొడుకులు మృతి

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** వేసవి సెలవులు.. కొడుకులకు ఈత నేర్పించాలని తండ్రి తపన. చివరికి కొడుకుతోపాటు తండ్రి చనిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ చాడ రంగారెడ్డి తన ఇద్దరు కొడుకులకు ఈత నేర్పించడానికి తిమ్మాపూర్ మండలంలోని వచ్చునూర్ గ్రామ శివారులో గల లోయర్ మానేర్ డ్యామ్ వద్దకు తీసుకెళ్లాడు. ముందుగా చిన్న కుమారుడు చైతన్యానంద (9)ను నీటిలోకి దింపాడు. పెద్దకొడుకు ఒడ్డు పైన కూర్చొని ఉన్నాడు. చిన్న కొడుకు తండ్రి కన్నా కాస్త ముందుకు వెళ్లి నీటిలో మునిగిపోవడాన్ని గమనించాడు. వెంటనే కొడుకును కాపాడడానికి వెళ్లే ప్రయత్నంలో ఇద్దరూ నీటిలోని బురద గుంటలో మునిగిపోయినట్లు సమాచారం. ఒడ్డుపై ఉన్న పెద్దకొడుకు కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి జాలర్లతో వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా ఎల్ఎండీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి మృతితో విషాదం నెలకొంది.



# కల్లేపల్లిలో ముగిసిన శకటోత్సవం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామంలో గల బండమీది పెరమండ్ల జాతర ఉత్సవాల సందర్భంగా బుధవారం శకటోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు ఎడ్లబండను, ట్రాక్టర్లను, గ్రామంలోని ఆటోలను, ద్విచక్ర వాహనాలను, ఆటోలను, వ్యాన్‌లను పురవీధుల గుండా డప్పుచప్పులతో గ్రామం చీరలో గల ఆంజనేయుని దేవాలయం చుట్టూ ప్రదక్షిణగా తిప్పారు.. శకటోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. బండమీది పెరుమాండ్ల ఆలయ ఉత్సవం ఏటా చైత్రమాసంలోని పౌర్ణమి తెల్లవారి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ఏటా వందల సంవత్సరాలుగా జరుపుకుంటున్నారు.

# వివాహిత ఆత్మహత్య

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** డ్యామ్‌లో దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. జ్యోతినగర్‌కు చెందిన పుల్లూరి అనూష యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం ఆమె జాబ్ కోసం వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దాంతో ఆమె భర్త వంశీ కృష్ణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. టూటౌన్‌లో కేసు నమోదు చేశారు. బుధవారం ఎల్ఎండీ వద్ద ఆమె బైక్, చెప్పులు కనిపించాయి. సీసీ ఫుటేజీ చెక్ చేయగా.. డ్యామ్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు.

# భూ కబ్జాల కేసులో సంచలనం

### 12 మందిపై కేసు.. నలుగురి రిమాండ్

### నిందితుల్లో కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి నిజమైనవిగా చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమే కాకుండా.. విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకు 12 మందిపై కేసు నమోదు చేయగా.. నలుగురిని రిమాండ్‌కు తరలించారు. కరీంనగర్ బ్యాంకు కాలనీకి చెందిన దొమ్మటి యుగంధర్ 2020, మార్చి నెలలో రేకుర్తి సర్వే నెంబర్ 16లో 711 చదరపు గజాల ఇంటి స్థలాన్ని తన భార్య దొమ్మటి లలిత పేరిట ప్రతిభ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేశారు. ఆ స్థలంలో ఓ షెడ్డును నిర్మించుకుని మున్సిపల్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. మ్యుటేషన్ ప్రక్రియలో ఉండగా 2021 మార్చి 17వ తేదీన 18వ డివిజన్ కార్పొరేటర్ మాధవి భర్త సుదగోని కృష్ణ గౌడ్‌తోపాటు అతని అనుచరులైన గుడి రమణా రెడ్డి, మహ్మద్ ఫెరోజుర్ రెహమాన్, కాంపెల్లి రామాంజనేయులు మరికొందరు యుగంధర్‌ను పిలిపించారు. ఈ స్థలాన్ని ఎందుకు కొనుగోలు చేశావని, తమ అధీనంలో ఉందని, సాయంత్రంలోగా 2లక్షల రూపాయలు ఇవ్వకుంటే ఆ షెడ్డును జేసీబీతో కూల్చివేస్తామని బెదిరించారు. వారి బెదిరింపులకు యుగంధర్ స్పందించలేదు. దీంతో తెల్లవారే సరికి అతని షెడ్డును ధ్వంసం చేశారు. బాధితుడు అతని స్నేహితుడైన పుల్లూరి శ్రీపతిరావును వెంట తీసుకుని సుదగోని కృష్ణ గౌడ్ వద్దకు వెళ్లి అడుగగా, డబ్బు చెల్లించకపోవడంతో కూల్చివేస్తానని చెప్పినట్లు తెలిపాడు. స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి అనుమతి లేనిదే ఆ స్థలంలో ఇంటిని నిర్మించలేమని బెదిరింపులకు గురిచేశారు. గత్యంతరం లేక తాను అడిగిన 2 లక్షల రూపాయలకు లక్ష యాభై వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకున్నాడు. చెప్పినట్లుగానే రెండు రోజుల్లో చెల్లించాడు. సుదగోని కృష్ణగౌడ్ ఆ డబ్బును తీసుకుంటూ, ఇంటి నెంబర్, ఇంటి నిర్మాణ అనుమతి ఇప్పిస్తానని, కానీ ఆ స్థలం ప్రతిభ అనే వ్యక్తికి చెందినది కాదని, రేవోజు లక్ష్మీరాజం అనే వ్యక్తిదని, అతని నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఆ తరువాత ఇదే కృష్ణగౌడ్ గ్రామపంచాయతీ నుండి ఇంటి నెం.1-81/ 4/4/4/2/2/1, మున్సిపల్ ఆఫీసులో మ్యుటేషన్ చేసిన ప్రాపర్టీ ట్యాక్స్ పత్రం బాధితుడైన యుంగందర్‌కు ఇచ్చాడు. తరువాత కొన్ని రోజులకు బేస్‌మెంట్ కట్టడానికి ప్రయత్నం చేయగా.. మళ్లీ కృష్ణాగౌడ్, ఫిరోజ్ ఖాన్లు వచ్చి బెదిరించారు. ఇక్కడ ఉన్న ఎకరం ల్యాండ్ మొత్తం కృష్ణాగౌడ్, రేవోజు లక్ష్మీరాజంకు చెందినదని, ఆ స్థలాన్ని కొత్త జైపాల్ రెడ్డి కోటి 20 లక్షల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకున్నాడని బెదిరించారు. కొత్త జైపాల్ రెడ్డి అనుచరుడైన గుర్రం రాజి రెడ్డి పేరిట ఉన్నదని, అదే స్థలం కావాలంటే గుంటకు 5 లక్షల రూపాయలు వారికి చెల్లించాలని, లేనియెడల ఆ స్థలంలో వారి అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణం చేపట్టనివ్వమని చెప్పారు. దాంతో గత్యంతరం లేక బాధితుడైన దొమ్మటి యుగంధర్ 5 లక్షలు, అతని పక్క ప్లాట్ యజమాని ఉజ్జయిని గంగాధర్ 2 లక్షల రూపాయలు కొత్త జైపాల్ రెడ్డికి ఇవ్వగా.. అతని అనుచరుడైన గుర్రం రాజిరెడ్డి పేరిట అగ్రిమెంట్ చేపించారు. వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలు తీసుకుని పరిశీలించగా అవి రేవోజు లక్ష్మీరాజం పేరిట గల నకిలీ అంతిమ పట్టాతోపాటు నాలా మార్పుగా గుర్తించామని, మోసపోయామని గ్రహించిన బాధితులు డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా అడ్వాన్సు డబ్బులు ఇవ్వలేదు. విసుగుచెందిన బాధితుడు కోర్టులో ఇంజంక్షన్ సివిల్ కేసు వేయగా ఆర్డర్ కూడా వచ్చింది. అది గ్రహించిన కృష్ణాగౌడ్, కొత్త జైపాల్ రెడ్డి ఇంజంక్షన్ ఆర్డర్‌ను రద్దు చేయించేందుకు కృష్ణాగౌడ్ తన భార్య సుదగోని మాధవి (18వ డివిజన్ కార్పొరేటర్) ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌లో దరఖాస్తు ఇప్పించారు. గతంలో తమకు కృష్ణాగౌడ్ ఇప్పించిన ఇంటి నెంబరు రద్దు చేయించారు. ఇంతలో అక్కడ ఎటువంటి ఇల్లు లేకున్నా.. మున్సిపల్ ఆర్ఐ శ్రీకాంత్, బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు ఆ ఎకరం భూమిలో షెడ్లు ఉన్నట్లుగా చూపించి రేవోజి లక్ష్మీరాజంకు అనుకూలంగా నివేదిక ఇచ్చారు. మున్సిపల్ నుండి 14 ఇంటి నెంబర్లు మంజూరు చేయించి వాటి ఆధారంగా అందాజ లక్ష్మీరాజం, కృష్ణాగౌడ్, కొత్త జయపాల్ రెడ్డి అనుచరులతోపాటు రాజేశ్వరి దేవి మరికొందరిపై, మొత్తం 14 డాక్యుమెంట్లు ఒకేరోజు తప్పుడు పత్రాలతో రేవోజి లక్ష్మీరాజం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడు. ఆ రిజిస్ట్రేషన్లపై లక్ష్మీరాజం కొడుకులు పరిపూర్ణాచారి, రాఘవాచారి తప్పుడు సాక్షి సంతకాలు చేసినట్లు బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏ1గా రేవోజు లక్ష్మీరాజం, ఏ2గా సుదగోని కృష్ణాగౌడ్, ఏ3గా కొత్త జైపాల్ రెడ్డి, ఏ4గా సుదగోని మాధవి, ఏ5గా గుడి రమణారెడ్డి, ఏ6గా మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్, రేకుర్తి, ఏ7గా కాంపెల్లి రామాంజనేయులు, గట్టుబుత్కూరు, ఏ8గా గుర్రం రాజిరెడ్డి, ఏ9 జంకే శ్రీకాంత్ (మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్/ఆర్ఐ) విద్యానగర్, ఏ10గా కొత్తపల్లి రాజు, సీతారాంపూర్, ఏ11గా రేవోజు పరిపూర్ణాచారి, ఏ12గా రేవోజు రాఘవచారి లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వారిలో మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్, కాంపెల్లి రామాంజనేయులు, జంకే శ్రీకాంత్, కొత్తపల్లి రాజును కోర్టులో హాజరు పరుచగా.. వారికి మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. వారిని కొత్తపల్లి పోలీసులు జైలుకు తరలించారు.

## ఇల్లంతకుంటలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత





దిలీప్ (ఎంపీసీ), ఎస్.సౌమ్య (బైపీసీ), ఎం.రజిత (సీఈసీ)

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఇల్లంతకుంటలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇల్లంతకుంట టీఎస్ మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 99 మంది హాజరు కాగా 92 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జై మధుకర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో 109 మంది విద్యార్థులు హాజరుకాగా 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో యామ ధీరజ్ 455 అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపీసీలో సి.హెచ్ శ్రావ్య 4 0 6 మార్కులు సాధించినట్లు, సీఈసీలో ఎం.రజిత 443 మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో దిలీప్ 954 బైపీసీలో ఎస్ .సౌమ్య 940 సీఈసీ లో ఆర్తి 89 9మార్కులు సాధించినట్టు మధుకర్ తెలిపారు. ఇకపోతే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 104 మంది విద్యార్థులు హాజరు కాగా 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 100 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 66 మంది ఉత్తీర్ణత పొందారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ లో కే. సాగర్ 451 మార్కులు పొందారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో బి. శివ912 మార్కులు బైపిసిలో బి.శ్రావ్య 909 మార్కులు పొందారని ప్రిన్సిపాల్ తెలిపారు. మండలంలో మొత్తంగా చూసినట్టుంటే ప్రథమ సంవత్సరంలో 54 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, ద్వితీయ సంవత్సరంలో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలుస్తుంది.



## పోలీస్ అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్‌గా వచ్చిన మనీష్ చౌదరిని బుధవారం రాత్రి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగుతున్నదని పోలీస్ అబ్జర్వర్‌కు వివరించారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ కే మహేశ్వర్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, పలు అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992

GENERAL NEWS







# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి సంచలనం సృష్టించినట్లు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు టి.శృతి 468, సిహెచ్.శ్రీహిత 468, వి.ప్రణవి 468, ఏ.శశిప్రీతమ్ 468, కె.వర్షిత్ 468, కె.రుత్విక్ 468, ఎస్.కార్తికేయ 468, కె.సృజల్ 468, టి.వర్షిత 468, యమ్.శ్రీవర్ష 468, పి.జి.ప్రియామృత 468, కె.వర్షిణి 468, ఇ.ప్రసన్న 468, యమ్.రుత్విక 468, జి.లక్ష్మీప్రసన్న 468. కె.అభిలాష్ 468, మార్కులతో 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. 65 మంది విద్యార్థులు 467 మార్కులు, 117 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు బి.నిలీమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 8 మంది విద్యార్థులు 437 మార్కులు, 25 మంది విద్యార్థులు 436 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఎంఈసీ విభాగంలో 500 మార్కులకు టి.అఖిల్ 494 మార్కులతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచాడు. యమ్.సహస్రరెడ్డి 493 మార్కులు, వి.అక్షయ్ వర్ధన్ 493 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు ఎస్.సృష్టిత 492 మార్కులు సాధించగా.. బి.గ్రీష్మ 491 మార్కులు సాధించింది.

సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు కె.కార్తికాబాబు 993, టి.సాహిత్య 993 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యున్నత స్థానంలో నిలిచారు. ఎల్.హర్షిత 992, బి.నిహారిక 992, యమ్.పల్లవి 991, డి.శివాంజలి 991, పి.విశ్వాణి 991, కె.మిశ్రా 991, ఎల్.అస్మిత 991, మారియామావిన్ 991, జి.ఉమాకాంత్ 991 మార్కులు సాధించారు. ఇంతేకాక 20 మంది విద్యార్థులు 990, ఆపై మార్కులు సాధించడం విశేషం. సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు సి.హెచ్.నిఖిల్ 990, బి.అమిత 990, ఏ.శ్రీనిధి 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్ట స్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు యమ్.వినమ్రత 974, జి.మహేష్కుమార్ 974 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో నిమ్రా అజ్మీ 978 మార్కులు యమ్.నజీర్ 972 మార్కులు సాధించారు. పోటీ పరీక్షలతోపాటుగా ఐపీఈలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో ఘన విజయం సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన, అత్యుత్తమ మార్కులు సాధించిన అల్ఫోర్స్ చిన్నారులను అభినందించారు.

## వెలిచాల రేఖ నామినేషన్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు వెలిచాల రాజేందర్ రావు సతీమణి వెలిచాల రేఖ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోమవారం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.

## పోలింగ్ ప్రశాంతంగా సాగేలా చర్యలు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ఏప్రిల్ 26 నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు. పోలింగ్ శాతంపై 3, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## 13 నామినేషన్లు.. 23 సెట్లు దాఖలు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ లోక్‌సభ స్థానానికి 23 నామినేషన్లు బుధవారం దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్, అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 13 మంది అభ్యర్థులు, వారి తరఫున ప్రతిపాదకులు 23 నామినేషన్ పత్రాలను అందించారని తెలిపారు. ఈ మేరకు వారి నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సతీమణి వెలిచాల రేఖ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి తరఫున మంగ రామచంద్రం ఒక సెట్ నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరఫున కరీంనగర్ సిరిసిల్ల జడ్పీ చైర్ పర్సన్లు కనుమల్ల విజయ, న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పిల్లి శ్రీలత-మహేష్, అక్కన్నపేట జడ్పీటీసీ భూక్యా మంగ రెండో సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా వినోద్ కుమార్ తరఫున మూడో సెట్ నామినేషన్‌ను సుధగోని శ్రీనాథ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి దాఖలు చేశారు. బుధవారం కొత్తగా ఎనిమిది మంది నామినేషన్లు వేశారు. ఐదుగురు 2, 3 సెట్ల నామినేషన్లు




దాఖలు చేశారు. జంగా అపర్ణ (ఇండిపెండెంట్), వెలిచాల రేఖ, (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెండు సెట్లు), గద్ద సతీష్ (ఇండిపెండెంట్), అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి (కాంగ్రెస్), బోయినపల్లి వినోద్ కుమార్ (బీఆర్ఎస్, రెండు సెట్లు), శివరాత్రి శ్రీనివాస్ (ఇండిపెండెంట్, నాలుగు సెట్లు), వేముల విక్రం రెడ్డి (ఇండిపెండెంట్, రెండు సెట్లు), చీకోటి వరుణ్ కుమార్ గుప్తా (తెలుగు కాంగ్రెస్ పార్టీ, నాలుగు సెట్లు), గౌరీశెట్టి సురేష్ (ఇండిపెండెంట్), బరిగె గట్టయ్య యాదవ్ (ఇండిపెండెంట్, రెండు సెట్లు), సూరం చంద్రశేఖర్, (ఇండిపెండెంట్ రెండో సెట్), పెద్దపల్లి శ్రావణ్ (భారతీయ యువకుల దళం, రెండో సెట్), గట్టు రాణాప్రతాప్ (సోషలిస్ట్ పార్టీ, రెండో సెట్) దాఖలు చేశారు.

## నేడు బండి సంజయ్ నామినేషన్

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నేడు ఉదయం 11.30 గంటలకు కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ భాయ్ పటేల్, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లోని ఎస్సారార్ కాలేజీ నుండి రాజీవ్ చౌక్ మీదుగా టవర్ సర్కిల్ మీదుగా కట్టరాంపూర్, బస్టాండ్, గీతా భవన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధమయ్యాయి. టవర్ సర్కిల్ వద్ద ర్యాలీని ఉద్దేశించి ఈ ముగ్గురు నేతలు ప్రసంగిస్తారు. అనంతరం గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డితో కలిసి జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్‌ను దాఖలు చేస్తారు. అనంతరం సంజయ్ తిరిగి ర్యాలీలో పాల్గొంటారు.